క్లుప్తంగా

హజ్ యాత్రికులకు సన్మానం



కొత్తకోట: పట్టణ కేంద్రానికి చెందిన ముస్లింలు మౌలానా, అస్లాం, జావేద్, అలీబాబా, హలీం, అంజిత్, పాషాలు శుక్రవారం పవిత్ర మక్కా మదీనాకూ వెళ్తున్న సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుకేశిని ఆధ్వర్యంలో సన్మానించారు. ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుని తిరిగి రావాలని చైర్‌పర్సన్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు చీర్ల నాగన్న సాగర్, తిరుపతయ్య, కోఆప్షన్ సభ్యులు వసీం, తాహేర్, పి.విశ్వేశ్వర్, అయ్యన్న, సాజిద్‌అలీ, ఎండీ సాధిక్, షకీల్, అహ్మద్, తన్వీర్, షబ్బీర్ తదితరులు ఉన్నారు.

జూనియర్ లెక్చరర్‌కు..



పెబ్బేరు రూరల్: పట్టణంలోని 12 వార్డుకు చెందిన హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ కుమార్తె ప్రశాంతి జూనియర్ లెక్చరర్‌గా ప్రభుత్వ ఉద్యోగం సాధించారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం ప్రశాంతి ఇంటికి వెళ్లి, ఆమెను సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులుగౌడ్, వెంకటరమణ, వెంకటేష్‌సాగర్, భానుప్రకాష్‌రెడ్డి, షకీల్ పాల్గొన్నారు.

విద్యార్థికి..

పెబ్బేరు రూరల్: శ్రీరంగాపురం మండలంలోని తాటిపాములకు చెందిన గోపాల్ గురుకుల పాఠశాలలో చదివి ఐఐటీ, ఉత్తరాఖండ్ ఠర్కిలో సీటు సాధించారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో గోపాల్‌ను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించారు. విద్యార్థికి ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో నందిమల్ల అశోక్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, సుబ్బు, అరుణ్‌యాదవ్, చిట్యాల రాము, యుగంధర్‌రెడ్డి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



పెబ్బేరు రూరల్: ముసురు వర్షాల కారణంగా శ్రీరంగాపురం మండలంలోని జానంపేటలో వడ్ల వెంకటయ్య నివాసగృహం గురువారం మధ్యాహ్నం కూలిపోయింది. శుక్రవారం కూలిన ఇంటిని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్‌యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి వచ్చే ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మొదటి ప్రాధాన్యత ఇచ్చి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

గోరింటాకు పండుగ



అమరచింత: పట్టణంలోని వాసవీ మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గోరింటాకు పండుగను ఘనంగా నిర్వహించారు. ఆర్యవైశ్య భవనంలో వాసవీ మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించిన సంఘం సభ్యులు ఒకరికొకరు చేతులకు గోరింటాకు పెట్టుకుని సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ శ్రావణి, వాసవీ మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు సువర్ణ, రాజ్యలక్ష్మి, మాధవి, గీత, స్వాతి, సరళ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో జారతే ఫాతెహా

కొత్తకోట రూరల్: మండలంలోని రామకృష్ణాపురంలో మొహర్రం ముగింపు మూడో రోజు సందర్భంగా జారతులు నిర్వహించారు. 10రోజుల పాటు భక్తిశ్రద్ధలతో మొహర్రం వేడుకలను జరుపుకొన్నామని, మూడో రోజున అలయ్ వద్ద పూలు, బుక్క, మాలిదతో గ్రామస్తులు జారతులను నిర్వహించడం అనవాయితీగా వస్తుందని పలువు పేర్కొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కొత్తకోట రూరల్: పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన సింగిరెడ్డి గిల్లిరాములు (60) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం ఉదయం మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే తక్షణ సాయం కింద రూ.10వేలు పంపించాడు. కాంగ్రెస్ నాయకులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, రూ.10వేల నగదును అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటస్వామి, రవి, బుచ్చన్న, రామాంజనేయులు, వెంకటస్వామి, కుర్మన్న, ఊషన్న, రాఘవేందర్, రాజశేఖర్, బోయ స్వామి, నీలం రవి, సాయిబాబ, హన్మంత్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రత బాధ్యత



ఆత్మకూర్‌లో పారిశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్, కమిషనర్ నాగరాజు

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలను తీసుకొని రోగాలను తరిమేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఫ్రై డే డ్రై డే సందర్భంగా 4వ వార్డులో కౌన్సిలర్ మహేశ్వరి ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. వర్షాల కారణంగా నివాసాల పరిసరాల్లో వర్షపు నీరు చేరి దోమలు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. డ్రమ్ములు, హౌసులు తదితర వాటిల్లో నీరు నిల్వ ఉంచకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

అమరచింత: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని, పరిసరాల పరిశుభ్రత కోసం ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం కోరారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆయా కాలనీల్లో పర్యటించి ఏపుగా పెరిగిన గడ్డిని తొలగించే పనులను మున్సిపల్ కార్మికులతో చేయించారు. వైద్య సిబ్బందితో మాట్లాడుతూ మురుగుకాల్వలలో దోమలు నివారణ మందులను పిచికారీ చేయాలని సూచించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగా జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఆర్ఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

పాన్‌గల్: పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండవచ్చని వైద్య సిబ్బంది పేర్కొన్నారు. ఫ్రైడే డ్రైడేలో భాగంగా శుక్రవారం మండలంలోని రేమద్దులలో వైద్య సిబ్బంది పర్యటించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని కాచి చల్లార్చిన తర్వాత తాగాలన్నారు. జ్వరం, తలనొప్పి, గొంతునొప్పి, శరీర నొప్పులు, కండ్లకలక ఇతర ఫ్లూ వంటి లక్షణాలు వుంటే వెంటనే వైద్యాధికారిని సంప్రదించాలని సూచించారు. వైద్య సిబ్బంది రాంచందర్, శాంతమ్మ పాల్గొన్నారు.

గోపాల్‌పేట: వర్షాకాలంలో ప్రజలు రోగాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఏఎల్ఓ టీం సభ్యులు అన్నారు. శుక్రవారం మండలంలోని జయన్న తిర్మలాపూర్‌లో ఏఎల్ఓ టీం సభ్యులు పర్యటించి రోడ్లు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. దోమలు వృద్ధి చెందకుండా ఉండాలంటే ఇళ్ల ఎదుట నీరు నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ పుష్పలత, సూపర్‌వైజర్ సుచిత్ర, ఏఎల్ఓ టీం సభ్యులు రాజశేఖర్‌రెడ్డి, జ్ఞానేశ్వర్, గోవిందరాజులు, ఏఎస్ఎం, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



రేమద్దులలో నిల్వ నీటిని పారబోస్తున్న సిబ్బంది



అమరచింతలో..



తిర్మలాపూర్‌లో..

దళారులను నమ్మి మోసపోవద్దు



ఎస్పీ గిరిధర్‌కు మొక్క అందిస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి: కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సీఎం ఆర్ఎఫ్ సాయం కోసం దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సూచించారు. అర్హులు నేరుగా జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తును అందజేసి సాయం పొందాలని సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి సర్కారులో అవినీతికి ఆస్కారం లేదన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బి.శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మహేష్, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలిసిపనిచేద్దాం

కలిసి పనిచేస్తూ.. శాంతిభద్రతలను కాపాడుదామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఎస్పీ రావుల గిరిధర్‌ను కోరారు. ఇటీవల జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేసి స్థానిక అంశాలపై చర్చించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, నాయకులు సాయిచరణ్ రెడ్డి ఉన్నారు.

పూర్వ విద్యార్థులు సహకరించాలి

పెబ్బేరు రూరల్: స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఉన్నతంగా స్థిరపడిన ప్రతి పూర్వ విద్యార్థి విరాళాలు అందించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే తనవంతు సహాయంగా పాఠశాల అభివృద్ధికి రూ.2లక్షల విరాళం, పూర్వ విద్యార్థి అయిన వల్లపురెడ్డి భానుప్రకాష్‌రెడ్డి రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఆయన శుక్రవారం బాలుర, బాలికల పాఠశాలలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శిథిలావస్థకు చేరిన పాఠశాల ప్రహరీ, అదనపు గదుల నిర్మాణం కోరకు కృషి చేస్తాను. పట్టణంలోని మత్స్యకళాలను సందర్శించారు. డంపింగ్ యార్డు, తాగునీటి సమస్య, బస్‌స్టాప్, కళాశాలకు రహదారి, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయించాలని అధ్యాపకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కళాశాలలో ఏర్పాటు చేసిన చేపల పెంపకం పాండ్స్‌ను పరిశీలించారు. అనంతరం ప్లాట్ల బాధితుల విజ్ఞప్తి మేరకు పట్టణంలోని శ్రీనివాస, కనకదుర్గ రియల్ ఎస్టేట్ వెంచర్ల చేసి ప్లాట్లను విక్రయించిన మోకాపైకి వెళ్లి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి బాధితులకు, రైతులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని భరోసానిచ్చారు. అనంతరం పెబ్బేరు, శ్రీరంగాపురం ఎంపీడీఓ కార్యాలయాల్లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. శ్రీరంగాపురం మండలకేంద్రంలోని అతిథి గృహం వద్ద మొక్కలు నాటి నీళ్లు పోశారు. కార్యక్రమంలో తహసీల్దార్లు లక్ష్మి, మురళీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు మూసివేయాలి



నియామకపత్రాలు అందుకుంటున్న అశ్విని రాధ, ఆవుల కవిత

వనపర్తి టౌన్: గల్లీల్లో బెల్ట్ షాపులు విచ్చలవిడిగా నిర్వహిస్తుండడంతో నివాస గృహాల వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అలాంటి బెల్ట్ షాపులను మూసివేయాలని బీజేపీ జిల్లా మహిళా మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు నారాయణ బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా అశ్విని రాధ, టౌన్, మండల అధ్యక్షురాలిగా జి. ఆవుల కవితయాదవ్‌ను నియమిస్తూ వాటికి సంబంధించిన పత్రాలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి, పార్టీ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అడ్డుకునేందుకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బచ్చు రాములు, అలివేలమ్మ, సీతారాములు, పెద్దిరాజు, సుమిత్రమ్మ, జిల్లా మాజీ అధ్యక్షురాలు కల్పన, లక్ష్మి, కవిత, సరోజ, అర్చన, పుష్ప, రాయల సాగర్, రాము తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న శాఖాపూర్‌వై గ్రామస్తులు

పెబ్బేరు రూరల్: మండలంలోని శాఖాపూర్.వై గ్రామంలోని సర్వే నంబర్ 254, 287 ప్రభుత్వ భూమిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆట స్థలం కోసం, రైతువేదిక నిర్మాణానికి కేటాయించారు. ఆ భూమిలో పాఠశాల నిర్మాణం, ఆట స్థలం ఉంది. గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆ భూమికి పట్టాలు చేయించుకొని ఆక్రమించుకున్నారని గ్రామస్తులు, యువకులు ఆరోపించారు. కబ్జా నుంచి రక్షించాలని శుక్రవారం పెబ్బేరు తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు కుమ్మరి శివకుమార్, తిరుపతయ్య, శివుడుయాదవ్, చందు, కిషోర్, తిరుమలేష్, రాఘవేందర్, దామోదర్, రవి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో రైతుల రద్దీ



యూనియన్ బ్యాంక్‌లో కిక్కిరిసిన రైతులు

అమరచింత: ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో తమ పేరు వచ్చిందో.. లేదో అని తెలుసుకునేందుకు శుక్రవారం మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకుకు తరలిరావడంతో బ్యాంకు రైతులతో కిటకిటలాడింది. బ్యాంకు అమరచింత, నర్వ మండలాలకు చెందిన 37 గ్రామాల ప్రజలు, రైతులకు సేవలందిస్తుంది. రూ.లక్ష లోపు రుణం తీసుకున్న రైతులు పట్టా పాసుపుస్తకాలతో బ్యాంకుకు తరలివచ్చి వివరాలను తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ రెండు, మూడు రోజుల్లో పూర్తి స్థాయి వివరాలతో రుణమాఫీ అయిన రైతుల వివరాలను నోటీస్ బోర్డుపై ఏర్పాటు చేస్తామని చెప్పారు.

అపరిశుభ్రంగా పాఠశాల ఆవరణ



జెడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీటి కొళాయిల దుస్థితి

అమరచింత: పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణం అపరిశుభ్రంగా తయారైంది. విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు జెడ్పీ చైర్మన్ నిధుల నుంచి ఏర్పాటు చేసిన తాగునీటి కుళాయిల వద్ద మురుగు, చెత్తనిల్వలు పెరిగి దుర్గంధం వెదజల్లుతున్నాయి. పాఠశాల ఆవరణంలో వర్షపు నీరు నిల్వ ఉండటంతో తరగతి గదుల్లోకి వెళ్తున్న విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పాఠశాల ఆవరణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

మార్కెట్‌యార్డ్ చైర్మన్‌గా పల్లెపాగ ప్రశాంత్



మదనాపురం: స్థానిక మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పల్లెపాగ ప్రశాంత్‌ను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సభ్యులుగా మేకల రామచంద్రయ్య, కె.శ్రీనివాసులు, ఎస్.రాములు, గొల్ల మాసన్న, టి.విజయ్, ఎం.పావని, పి.వెంకటేష్‌నాయక్, బి.శేఖర్‌రెడ్డి, బొక్క బాలయ్య, ఎండీ పీర్ మహమూద్, సి.చంద్రుడు, పి.రజినికాంత్, చైర్మన్ పీఏసీఎస్ కొత్తకోట, మార్కెటింగ్ ఆఫీసర్ వనపర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వ్యవసాయ శాఖ వనపర్తి, ప్రత్యేక అధికారి గ్రామ పంచాయతీ వారిని సభ్యులుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పదవి అప్పజెప్పినందుకు బాధ్యతగా పని చేస్తానన్నారు. మంత్రి జూపల్లితో పాటు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డీపీఓ ఎక్కడ..?

వనపర్తి: గడిచిన పార్లమెంటు ఎన్నికలకు ముందు డీఎల్‌పీఓగా జిల్లాకు వచ్చిన అధికారికి ఇన్‌చార్జి డీపీఓగా కలెక్టర్ బాధ్యతలు అప్పగించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి కాగానే.. హైదరాబాద్‌కు బదిలీ చేయించుకునే ప్రయత్నంలో ఆయన అనారోగ్య సమస్య పేరుతో సెలవుపెట్టగా.. జిల్లా ఉన్నతాధికారులు సెలవును ఆమోదించారు. ఆయన డీపీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్లతో మెయిల్‌లో సెలవులను పొడగించుకుంటూ తాను ఇక్కడకు వచ్చే ముందు పనిచేసిన ప్రాంతం హైదరాబాద్‌కు వెళ్లాలనే ప్రయత్నం ముమ్మరంగా చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన లేకపోవటంతో మిగతా ఉద్యోగులపై పనిభారం పెరుగుతోంది.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

పాన్‌గల్: మండలంలోని బుసిరెడ్డిపల్లిలో విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు, బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శ్రీశైలం పశువులను గ్రామ శివారులో పంట పొలాలకు మేత కోసం తీసుకెళ్లాడు. రైతు తన పంట పొలంలో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా మేత మేస్తున్న పశువులల్లో ఆవు ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో మేత మేస్తూ వైర్లకు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై మృత్యువాత పడింది. ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మె తక్కువ ఎత్తులో ఉండటంతో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని రైతులు వాపోతున్నారు. ఆవు విలువ రూ.30 వేలు వరకు ఉంటుందని రైతు పేర్కొన్నారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రైతు కోరారు.

ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు



సూచిక బోర్డు ఏర్పాటు చేస్తున్న స్పెషల్ ఆఫీసర్ లక్ష్మప్ప

అమరచింత: పట్టణంలోని ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం కాకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామని ప్రత్యేక అధికారి, మత్స్యశాఖ ఏడీ లక్ష్మప్ప తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వెంచర్లలో కేటాయించిన పది శాతం వాటా భూములను పరిశీలించి, వాటిలో సూచిక బోర్డులను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా ఉన్నప్పటి నుంచి మున్సిపాలిటీగా మారిన తర్వాత ఎన్ని వెంచర్లు ఏర్పాటు చేశారు.. వాటిలో ఎన్ని డీటీసీపీ లేఅవుట్‌గా ఉన్నాయన్నా వివరాలను సేకరించి వాటిలో మున్సిపల్‌కు దక్కాల్సిన పది శాతం భూమిని తీసుకునేందుకు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీంకు సూచించారు. వర్షాకాలంలో వర్షపు నీటితో పాటు మురుగు నిల్వ ఉండకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని కోరారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు కలుషితం అవుతుందన్న ఆరోపణల మేరకు మిషన్ భగీరథ ఏఈతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలన్నారు. వారం రోజుల వ్యవధిలో నీటి సరఫరాలో మార్పు రాకుంటే విషయాన్ని కలెక్టర్‌కు విన్నవిస్తామన్నారు. పట్టణంలోని ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రతకు తోడ్పాటు అందించాలని ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నురుల్‌నదీం, ఆర్ఐ కృష్ణయ్య సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ ఎన్‌బీ రత్నం

మదనాపురం: సైబర్ నేరాలతో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెస్సేజ్‌లకు స్పందించొద్దని సైబర్ డీఎస్పీ ఎన్‌బీ రత్నం సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మనకు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ వివరాలను అడిగితే చెప్పొద్దన్నారు. బ్యాంక్ ఖాతా అప్డేట్ వంటి ఫోన్ కాల్స్ సిబ్బంది చేయరని, ఒకవేళ అలాంటి కాల్స్ వస్తే సమీపంలోని బ్యాంక్‌ను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం చేపట్టిన రుణమాఫీ నేపథ్యంలో కొందరు సైబర్ నేరస్తులు బ్యాంకు పేరిట వాట్సాప్ ద్వారా వివరాలు అడిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడితే వెంటనే 1930 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్ఎం మద్దిలేటి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వంట కార్మికుల ఆందోళన



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న వంట ఏజెన్సీ మహిళలు

అమరచింత: ఐదు నెలలుగా వంట ఏజెన్సీ మహిళలకు మధ్యాహ్న భోజన బిల్లులు అందకపోవడం, ఆపై గుడ్డు బిల్లులు, గౌరవ వేతనాలు ఇవ్వడంలో ప్రభుత్వం అలసత్వం చూపడంతో ఏజెన్సీ మహిళలు జిల్లా కేంద్రంలో శనివారం ధర్నాకు సిద్ధం అయ్యారు. శనివారం పాఠశాలలో మధ్యాహ్న భోజనం తయారు చేయడం లేదంటూ ఏంఈఓలకు వంట ఏజెన్సీల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చారు. దీంతో శనివారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఎలా అందించాలా అన్న సందిగ్ధంలో ఆయా పాఠశాలల ప్రధానోపధ్యాయులు ఉన్నారు. ప్రభుత్వం ఇస్తున్న మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం తయారు చేయడానికి ఇబ్బందులు పడుతున్న వంట ఏజెన్సీ మహిళలకు పెరిగిన కురగాయల ధరలు ఆందోళన కలిగిస్తున్నాయి. నిత్యం ధరలు పెరుగుతున్నా విద్యార్థులకు ఇచ్చే భోజనం ధరలను మాత్రం ప్రభుత్వం పెంచకపోవడం సరికాదని వాపోతున్నారు. గుడ్డు కోసం ఒక్కొక్క విద్యార్థి రూ.ఐదు చెల్లిస్తుందని, కానీ మార్కెట్‌లో గుడ్డు ధర రూ.7 పలుకుతుండడంతో ప్రతి విద్యార్థి మీద అదనంగా రూ.2 భారం పడుతుందన్నారు.

రైతును రాజు చేయడమే కాంగ్రెస్ లక్ష్యం



గోప్లాపూర్‌లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు



కొత్తకోటలో ఎద్దుల బండిపై అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట రూరల్: రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. రూ.లక్ష లోపు రైతుల రుణమాఫీ చేసిన సందర్భంగా కొత్తకోట, మదనాపురం మండలాలకు సంబంధించిన రైతులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం కొత్తకోటలో సంబరాలు నిర్వహించారు. కార్యక్రమానికి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యేకు రైతులు, కాంగ్రెస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. పట్టణంలోని ప్రధాన రోడ్ల వెంట ఎడ్లబండ్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం స్థానిక చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం రూ.2లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. 70లక్షల మంది రైతులకు రూ.31వేల కోట్లు రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే గొప్ప విషమన్నారు. కేంద్రంలో 10ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్రమోదీ దేశంలో కార్పొరేట్లకు రూ.లక్షల కోట్ల రుణాలు మాఫీ, రైతులను నట్టేట ముంచారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కేసీఆర్ రూ.28వేల కోట్ల రుణమాఫీ చేయలేక చేతులెత్తేశారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.ప్రశాంత్, బోయేజ్, పి.కృష్ణారెడ్డి, ఎన్ఆర్ఐ అమర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ పీజే బాబు, సత్యారెడ్డి, బీచుపల్లియాదవ్, రావుల కర్ణాకర్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దమందడి మండలంలో..

రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయడంతో పెద్దమందడి మండలంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, రైతులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. పెద్దమందడి మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులతో కలిసి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో పెంటన్నయాదవ్, సత్యారెడ్డి, కోట్ల రవి, గట్టుమన్యం, శ్రీనివాసులు, దయాకర్, రమేష్‌గౌడ్, రఘు, రాజు తదితరులు ఉన్నారు.

పాన్‌గల్: మండలంలోని దావాత్‌ఖాన్‌పల్లి, గోప్లాపూర్, ఆకునోనిపల్లెతండాల్లో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి జూపల్లి చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పుల్లారావు, రాములు, ప్రసాద్‌గౌడు, దశరథం, రాజుగౌడు, బాలకృష్ణ, రాజునాయుడు, రైతులు పాల్గొన్నారు.

పెబ్బేరు రూరల్: వనపర్తి మండలంలోని చందాపురం చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. క్యాక్రమంలో గోపాల్, ఆవుల చంద్రశేఖర్, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, యమదుగ్గి, గణేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.